RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 268 శనివారం, అక్టోబర్ 17, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

జహీరాబాద్‌లో హ్యుందాయ్ ఆర్ అండ్ డీ కేంద్రం

4,276 మందికి ఉద్యోగాలు

- సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు
- జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన
- ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి
- అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్



హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. హ్యుందాయ్ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని హ్యుందాయ్ ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ భారీ పెట్టుబడితో జహీరాబాద్ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుండంటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

హైదరాబాద్‌లో అర్ధరాత్రి నాకాబందీ..

అదుపులో 48 మంది



హైదరాబాద్, అక్టోబర్16: నగరంలో గత అర్ధ రాత్రి 'ఆపరేషన్ కవచ్' పేరిట పోలీసులు ప్రత్యేక నాకాబందీ నిర్వహించినట్లు పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ శుక్రవారం హైదరాబాద్‌లో తెలిపారు. దాదాపు 100కుపైగా బృందాలతో ప్రత్యేక నాకాబందీ నిర్వహించామని చెప్పారు. 3 వేల మంది పోలీసులతో విస్తృత తనిఖీలు నిర్వహించామని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో 725 వాహనాలు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. అలాగే 48 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నామని అన్నారు. ఈ ఆపరేషన్ కవచ్‌లో 5 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశామని తెలిపారు. ఇక ఈ తనిఖీల్లో ఓ ఆయుధం స్వాధీనం చేసుకోగా.. రెండు గంజాయి కేసులు నమోదు చేశామని చెప్పారు. అయితే ఈ తనిఖీల్లో అత్యధికంగా గోల్కొండ జోన్‌లో సరైన పత్రాలు లేని 213 వాహనాలు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. జూబ్లీహిల్స్ జోన్‌లో 18 వాహనాలు డిటైన్.. 8 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.నంబర్ ప్లేట్లు తారుమారు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వాహనదారులను హెచ్చరించారు. నంబర్ ప్లేట్లను స్పష్టంగా ఉంచుకోవాలంటూ వాహన దారులకు నగర పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు.

ఇది కాంగ్రెస్ చేతగానితనం వల్ల వచ్చిన కరవు.

1,000 టీఎంసీల నీళ్లను వృథాగా దిగువకు వదిలారు



హైదరాబాద్:తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న నీటి ఎద్దడికి ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో కనిపిస్తున్నది కాలం తెచ్చిన కరవు కాదని, కాంగ్రెస్ సర్కారు తెచ్చిన 'చేతకాని కరవు' అని విమర్శించారు. పంపులు ఆన్ చేయకుండా, రిజర్వాయర్లను నింపకుండా నీటిని వృథాగా దిగువకు వదిలేశారని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ ఏడాది జూన్ 1 నుంచి ఇప్పటివరకు 750 టీఎంసీలకు పైగా గోదావరి నీటిని, 250 టీఎం సీల కృష్ణా జలాలను సముద్రంలోకి, దిగువ ప్రాంతాలకు వదిలేశారని కేటీఆర్ పేర్కొన్నారు. కన్నెపల్లి, దేవాదుల పంపులను సక్రమంగా నిర్వహించి వినియోగించుకుని ఉంటే గోదావరి పరివాహక ప్రాంతంలోని రిజర్వాయర్లు, చెరువులు నిండేవని అన్నారు. కానీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కృష్ణా జలాలను వినియోగించుకునేందుకు వీలున్న పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాల పంపులను ఆన్ చేయకుండా నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ప్రాజెక్టుల ద్వారా నీటిని ఎత్తిపోసి నిల్వ చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు.

సింగరేణి కార్మికులు చనిపోతే

పట్టించుకోని కేసీఆర్



జగిత్యాల, అక్టోబర్16:
సింగరేణి సంస్థపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య వాడివేడిగా మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విరుచుకుపడ్డారు. శుక్రవారం జగిత్యాలలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికులు చనిపోతే కేసీఆర్‌పట్టించుకోలేదని విమర్శించారు. మీ ప్రభుత్వ హయాంలో ఒక్క సింగరేణిగనినిఅయినాపరిశీలించారా? అంటూ ఆ పార్టీ అగ్రనేతలు కేసీఆర్, సింగరేణికేటీఆర్‌లను ఆయన సూటిగా ప్రశ్నించారు. సింగరేణికి గడ్డం పెంచుకుని వస్తే లాభం ఏమిటీ అని కేటీఆర్‌ను ఆయన నిలదీశారు.కేసీఆర్‌ను జగిత్యాల మాజీ ఎమ్మెల్యే టి. జీవన్ రెడ్డి తిట్టినట్లు ఎవరూ తిట్టలేదన్నారు.సింగరేణి అవినీతి జరిగిందని గతంలో జీవన్ రెడ్డి ఆరోపించ లేదా? అని గుర్తు చేశారు.

రాహుల్ గాంధీ దాదాగిరి చేస్తున్నారా?

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం


- కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు విపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపణ
- పది నెలల్లో మోదీ సర్కార్ పడిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శ
- 2029 వరకు మోదీ ప్రధానిగా ఉండాలని ప్రజలు తీర్పు ఇచ్చారని వ్యాఖ్య



హైదరాబాద్:కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలను ఆయన "తాటాకు చప్పుళ్లు"గా అభివర్ణించారు. ప్రజాతీర్పును గౌరవించకుండా, దేశంలో అరాచకాన్ని సృష్టించి ప్రభుత్వాన్ని కూలదోయాలని విపక్షాలు పగటి కలలు కంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను ప్రతిపక్షాలు దుర్వినియోగం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. "పది నెలల్లో మోదీ ప్రభుత్వం కూలిపోతుంది" అంటూ కొన్ని పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఆయన, ఇది ప్రజాతీర్పును అవమానించడమేనని పేర్కొన్నారు."ప్రధానిగా నరేంద్ర మోదీ 2029 వరకు కొనసాగాలని ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారు. అయితే, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాల్లో ప్రభుత్వాలను మార్చినట్లుగా ఇక్కడ కూడా చేయాలని ప్రతిపక్షాలు దింపుడుకల్లం ఆశలతో ఉన్నాయి. వారి ఆశలు ఎప్పటికీ నెరవేరవు" అని కిషన్‌రెడ్డి విమర్శించారు.ప్రపంచ దేశాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ, ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం స్థిరంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ పనితీరును చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ చేసే తాటాకు చప్పుళ్లకు మోదీ ప్రభుత్వం భయపడదని, తమ ప్రభుత్వం అత్యంత స్థిరంగా ఉందని, పూర్తికాలం కొనసాగుతుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

సానిక సమరానికి టీడీపీ సె..


అభ్యర్థుల ఎంపికలో చంద్రబాబు పక్కా వ్యూహం



అమరావతి:ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైన నేపథ్యంలో అధికార తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల ఎంపికపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. కూటమి భాగస్వామ్య పక్షాలతో సీట్ల సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేసిన టీడీపీ అధిష్ఠానం, ఇప్పుడు గెలుపు గుర్రాలను గుర్తించే పనిలో నిమగ్నమైంది. ముఖ్యమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షిస్తూ, సమర్థులైన అభ్యర్థులను బరిలోకి దించేందుకు ముమ్మర కసరత్తు చేస్తున్నారు. ఈ కీలకమైన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. కేవలం పార్టీ వద్ద ఉన్న సమాచారంపైనే ఆధారపడకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలను విస్తృతంగా సేకరిస్తున్నారు. అభ్యర్థి వ్యక్తిగత ప్రతిష్ఠ, ప్రజామోదం, నాయకత్వ లక్షణాలు, సేవా నిబద్ధత వంటి అంశాలను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటున్నారు. ప్రతి మున్సిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీకి సంబంధించి లోతైన విశ్లేషణ జరుపుతూ వడపోత కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహిస్తున్నారు. ఈసారి మేయర్లు, మునిసిపల్ చైర్మన్ల ఎన్నిక ప్రత్యక్ష పద్ధతిలో జరగనుండటంతో అభ్యర్థుల ఎంపిక మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో కేవలం పార్టీ కేడర్‌లోనే కాకుండా ప్రజల్లో మంచి పేరున్న, బలమైన అభ్యర్థులకే పట్టం కట్టాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ప్రత్యక్ష అంచనాతో అన్ని కోణాల్లో ఆలోచించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

అయోమయంలో భారత విదేశాంగ అధికారులు

మోదీ కోరుకుంటే నేనే వివరిస్తా



న్యూ ఢిల్లీ : అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత పర్యటనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభు త్వాన్ని నిలదీశారు. రూబియో ముం బయిలో భారత ప్రభుత్వ అధికా రులతో సమావేశం కానున్న విషయ ంపై విదేశాంగ శాఖ అధికారులకే స్పష్టత లేదని విమర్శించారు. ఆ వ్యవ హారంపై ప్రధాని నరేంద్ర మోదీ వివరణ ఇవ్వాలని అన్నారు. ఒకవేళ మోదీ కోరుకుంటే తానే వివరిస్తానం టూ ఎక్స్‌లో వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఇటీవల రూబియో పర్యటనకు సంబంధించిన వివరా లను వెల్లడించిన నేపథ్యంలో రాహుల్ పలు వ్యాఖ్యలు చేశారు. వచ్చే వారం ముంబయిలో భారత ప్రభుత్వ అధికారులతో రూబియో సమావేశమవుతారని, ఆ భేటీలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా పాల్గొంటారని భావిస్తున్నట్లు గోర్ తెలిపారు. దీనిపై స్పందించిన రాహుల్, భారత విదేశాంగ శాఖలోనే ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందంటూ కేంద్రంపై తాజాగా విమర్శలు గుప్పించారు.మార్కో రూబియో తన ఉద్యోగిని ముంబయికి పిలిపించుకున్నారంటూ రాహుల్ తన పోస్టులో పేర్కొన్నారు. విదేశాంగ శాఖలోని అధికారులు ఏం జరుగుతుందో తెలియక అయోమయంలో ఉన్నారని ప్రధాని మోదీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆ విషయం గురించి మోదీ వివరించాల్సి ఉంటుందని, లేదంటే తానే వివరించాల్సి వస్తుందంటూ సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా ఎద్దేవా చేశారు రాహుల్ గాంధీ.అయితే రూబియో పర్యటనపై కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించింది. భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో రూబియో భేటీ గురించి అమెరికా రాయబారి వివరాలు వెల్లడించడంపై అభ్యంతరం తెలిపింది.

తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో

జనసేన ప్రచారం



హైదరాబాద్:
తెలంగాణలో జనసేన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించింది. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ 'జనసేన గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్ ప్రచార రథాన్ని' ఇవాళ హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ప్రారంభించారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ ప్రచారం నిర్వహిస్తారు.ఈ స్థానంలో జనసేన అభ్యర్థిగా గడల శ్రీనివాసరావు బరిలో ఉన్నారు. మణికొండలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రచార ప్రారంభానికి పార్టీ నేతలు, సామాజిక సేవకులు హాజరైయ్యారు. అలాగే జనసేనలో చేరిన పలువురు క్రీడాకారులు, యువతకు పవన్ కల్యాణ్ పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. తెలంగాణలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణంపై పవన్ కల్యాణ్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగానే ఇటీవల హైదరాబాద్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

పరిగి టీచర్స్ కాలనీలో భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలు.

పరిగి, అక్టోబర్ 17 (తెలంగాణ డైలి న్యూస్) : వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు టీచర్స్ కాలనీలో ఉన్న శ్రీ అమృతాంజనేయ స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన కుంకుమ అర్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకకు కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.?దేవాలయ ప్రాంగణంలో వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తిభావంతో కుంకుమ అర్చనలో పాల్గొని లోక కల్యాణం కోసం, కుటుంబ చల్లదనం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ?ఈ సందర్భంగా భక్తులు, కాలనీ ప్రజలు తమ అనుభవాలను



పంచుకుంటూ.“ప్రతి ఏటా దేవి నవరాత్రి వేడుకలను మన కాలనీలో ఇంత ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. అమృతాంజనేయ స్వామి దేవాలయంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగడం వల్ల కాలనీలో సానుకూల వాతావరణం, సుఖశాంతులు వెల్లివిరుస్తాయి. అమ్మవారి కుంకుమ అర్చనలో పాల్గొనడం మాకు మనశ్శాంతిని, అంతులేని దైవబలాన్ని ఇస్తోంది” అని ఆనందం వ్యక్తం చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అమ్మవారి ప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలతో టీచర్స్ కాలనీ మొత్తం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్, కాలనీ పెద్దలు, మహిళలు, భక్తులు యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పరిగిలో ఘనంగా అమ్మవారి కుంకుమార్చన..

- పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్



పరిగి, అక్టోబర్ (తెలంగాణ డైలి న్యూస్) : దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పరిగి పురపాలక సంఘం 16వ వార్డులోని ముదిరాజ్ సంఘం భవనంలో మహిళల ఆధ్వర్యంలో అమ్మవారి కుంకుమార్చన పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ కుదుముల రజిత వెంకటేష్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో పరిగి పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారో గ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కుంకుమార్చన కార్యక్రమంలో వార్డుకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, హారతి పళ్లెములతో అమ్మవారికి హారతులు ఇస్తూ, భక్తి పాటలు పాడుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. దుర్గామాత విగ్రహం వద్ద మహిళలంతా సామూహికంగా కుంకుమార్చన చేసి మొక్కులు చెల్లించుకున్నారు. నవరాత్రులలో అమ్మవారిని పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని, మహిళల ఐక్యతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని చైర్ పర్సన్ రజిత వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో 16వ వార్డు మహిళలు, చిన్నారులు, ముదిరాజ్ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హరీష్ రావుతో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి భేటీ..

పరిగి, అక్టోబర్ 17 (తెలంగాణ డైలి న్యూస్) :

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావును పరిగి మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ నాయకులు కొప్పుల మహేష్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని హరీష్ రావు నివాసంలో జరిగిన ఈ సమావేశంలో పలు ముఖ్యమైన రాజకీయ, ప్రాంతీయ అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గంలోని ప్రస్తుత పరిస్థితులను, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను హరీష్ రావు దృష్టికి మహేష్ రెడ్డి తీసుకెళ్లారు. ముఖ్యంగా నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా సరిగ్గా లేకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు. కరెంటు కోతల కారణంగా





పంటలు ఎండిపోయే పరిస్థితి దాపరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు అందక, విద్యుత్ కష్టాలతో రైతులు రాత్రివేళల్లో సైతం పొలాల వద్దే కాపలా కాయాల్సి వస్తోందని హరీష్ రావుకు తెలియజేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ శ్రేణులు నిరంతరం పోరాడాలని ఈ సందర్భంగా హరీష్ రావు సూచించారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, రైతులకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ తరపున పోరాటం కొనసాగిస్తామని కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు.

కలెక్షన్లలో ‘ఫుల్ జోష్’..

వసతుల్లో మాత్రం ‘బిగ్ జీరో’..

●అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం..

తహసిల్దార్ కార్యాలయం

● బయట పిచ్చి మొక్కలు.. లోపల పనుల జాప్యం..

● రైతుల రక్తం పిండుతున్న వసూళ్ల రాజాలు..

● కనీసం తాగడానికి నీళ్లు కూడా దిక్కులేని దుస్థితి...

వికారాబాద్, అక్టోబర్ 17 (తెలంగాణ డైలి న్యూస్) :



రాష్ట్ర ప్రభుత్వాలు పారదర్శక పాలన, ప్రజల వద్దకే సేవలు అని ఎంత గొప్పగా మైకుల్లో కూతలు కూస్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం ‘ఆహా ఓహో.. లోపలంతా డొల్ల’ అన్నట్లు తయారైంది. అందుకు సజీవ సాక్ష్యమే వికారాబాద్ తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయం! నిత్యం వందలాది మంది పేదలు, రైతులు, అర్జీదారులతో కిటకిటలాడే ఈ కార్యాలయం అధికారుల నిర్లక్ష్యానికి, అలసత్వానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ప్రజాసేవ చేయాల్సిన ఆఫీసు.. నేడు పిచ్చి మొక్కలు, విషకీటకాలకు అడ్డాగా మారి భయం గొల్పుతోంది.?కార్యాలయ ఆవరణలోకి అడుగుపెడితే చాలు.. అదొక ప్రభుత్వ ఆఫీసా లేక దట్టమైన అడవా అనే అనుమానం రాక మానదు. ఎటు చూసినా మోకాలు లోతు పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలే దర్శనమిస్తున్నాయి. దాంతో ఆవరణ అంతా విషసర్పాలు, కీటకాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. కాస్త అటుఇటుగా అడుగు వేస్తే ఏ పాము కాటేస్తుందోనని ఆఫీసుకు వచ్చే రైతులు గుండెల్లో రైళ్లు పరిగెడుతుండగా తిరుగుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏ క్షణంలో ముప్పు ముంచుకొస్తుందోనని జనం వణికిపోతున్నారు.

– సమాచారం ‘తుప్పు’పట్టింది.. సూచికలు ‘మాయం...

ప్రజలకు ఏ విభాగానికి వెళ్లాలో తెలిపే సమాచార బోర్డులు పూర్తిగా తుప్పు పట్టిపోయాయి. వాటిపై ఉన్న అక్షరాలు కాలగర్భంలో కలిసిపోవడంతో ఏ పనికి ఎవరిని కలవాలో తెలియక దూర ప్రాంతాల నుంచి వచ్చే గ్రామీణులు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని ఆఫీసు చుట్టూ తిరిగే దళారులు అమాయక ప్రజలను నిలువునా దోచేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

– కనీస వసతులు నిల్.. ‘దాహం’ తీర్చే దిక్కులేదే...

తీవ్రమైన ఎండలో, వర్షంలో కిలోమీటర్ల దూరం నుంచి వచ్చే పేద అర్జీదారులకు కూర్చోవడానికి ఒక్క బెంచీ లేదా కుర్చీ కూడా దిక్కులేదు. నిలబడటానికి నీడ లేక ఆరుబయటే నరకయాతన అనుభవిస్తున్నారు. ఇక ఆఫీసులో మంచినీటి సౌకర్యం ఉందా అంటే అదీ శూన్యమే! దాహంతో అలమటించే రైతులు కొనుక్కుని తాగాల్సిన దుస్థితి దాపరించింది. ‘స్వచ్ఛ భారత్’ అంటూ నినాదాలు చేసే అధికారులకు ఈ కార్యాలయ పారిశుధ్యం కంటికి కనిపించడం లేదా అని స్థానికులు నిలదీస్తున్నారు.

– జోరుగా ‘కలెక్షన్లు’.. పనుల్లో మాత్రం తీవ్ర ‘జాప్యం...



రైతుల నుంచి వివిధ ఫీజులు, కలెక్షన్ల పేరిట రాబడి మాత్రం ‘ఫుల్ జోష్’లో సాగుతోంది. జేబులు నింపుకోవడంలో చూపించే శ్రద్ధ, ఆవరణను శుభ్రం చేయడంలో గానీ, ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో గానీ చూపించడం లేదని బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయం బయట ముళ్ల పొదలు ఆవరించి ఉంటే.. లోపల మాత్రం పనుల జాప్యంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. ఒక్క చిన్న పని కోసం లేదా సర్టిఫికెట్ కోసం వారాల తరబడి కాళ్లరిగేలా తిప్పుకుంటూ అధికారులుకాలయాపనచేస్తున్నారనిప్రజలు మండిపడుతున్నారు.

– ఇప్పటికైనా ‘ప్రభుత్వ పెద్దలు’ స్పందించేనా...

అధికారుల తీరుపై వికారాబాద్ ప్రజల సహనం నశించింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి వికారాబాద్ ఎమ్మార్వో కార్యాలయంలో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. పరిసరాల్లోని పొదలను తొలగించి, తాగునీరు, సీటింగ్ వసతులు కల్పించడం తో పాటు లోపల పనుల్లో జాప్యం లేకుండా పారదర్శక సేవలు అందించాలని కోరుతున్నారు. లేనిపక్షంలో ఎమ్మార్వో ఆఫీసు ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరిస్తున్నారు.

పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

- మాజీ వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్




గండీడ్, అక్టోబర్ 17 (తెలంగాణ డైలి న్యూస్) :

హైదరాబాద్ – రంగారెడ్డి – మహబూబ్‌నగర్ పట్టభద్రుల నియోజకవర్గ మాజీ వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్ తమ ఓటును నమోదు చేసుకున్నారు. దరఖాస్తు ప్రతి (ఫారం-18)ను మండల తహసీల్దార్ రాజగోపాల్ కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య గౌడ్ మాట్లాడుతూ... డిగ్రీ పూర్తయి మూడేళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును పొంది, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించా రు. అర్హులైన యువతీ యువకులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కుల్కచర్ల లో ఘోర రోడ్డు ప్రమాదం మృతి







కుల్కచర్ల,అక్టోబర్ 17 (తెలంగాణ డైలి న్యూస్) : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్ర సమీపంలోని రాములు గౌడ్ రైస్ మిల్లు సమీపంలోని మూలమలుపు దగ్గర శుక్రవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... మహబూబ్‌నగర్ జిల్లా, గదిర్యాల్ నివాసి పకిరి మల్లిక్ (35) కోళ్ళ మాంసం విక్రయాలు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పనిముగించుకుని కుల్కచర్ల నుండి స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, కంకర లోడుతో వెళ్తున్న లారీ (నంబర్: టీఎస్13యూసీ 5888) ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో మల్లిక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం పరిగి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రమేష్ కుమార్ వెల్లడించారు.

కొల్లూరులో భక్తిశ్రద్ధలతో బంగారు మైసమ్మ ఉత్సవాలు

నవాబ్‌పేట,అక్టోబర్ 17 (తెలంగాణ డైలి న్యూస్) :

మహబూబ్ నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం కొల్లూరు గ్రామంలో బంగారు మైసమ్మ అమ్మవారి ఉత్సవాలు గురువారం భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు, తోరణాలతో శోభాయమానంగా అలంకరించారు. గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి, తమ మొక్కుబడులు చెల్లించుకు న్నారు. ప్రజలంతా సంతోషంగా, ఈ ఉత్సవాలకు నవాబ్‌పేట ఎస్సై వి. నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారో గ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో ప్రజలంతా రాజకీయాలు, పార్టీలకు అతీతంగా కలిసిమెలిసి స్నేహభావంతో ఉండాలని కోరారు. ?ఈ ఉత్సవాలకు కొల్లూరు సర్పంచ్ సేవ్యా నాయక్,





గ్రామ పెద్దలు సుధీర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తులసీరామ్ నాయక్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ వి. చందర్ నాయక్ శ్రీకారం చుట్టి, ముందండి నడిపించారు. భక్తుల కోలాహలంతో కొల్లూరు గ్రామం అంతా భక్తిభావంతో ఉప్పొంగిపోయింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహ రాజు, రాఘవేందర్, మేటి కృష్ణారెడ్డి, మేటి రఘుపతి, మేటి రాందేవరెడ్డి, మేటి మోహన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వాసు యాదవ్, లంబ వెంకటయ్య, రామకృష్ణ, వెంకట్రాములు, చిన్నయ్య, వీరేష్, కుమార్, ఎర్ర శ్రీనివాస్, ఎర్ర వెంకటయ్య, బి. బాల్ రాజ్, సి. రాములు, బ్యాగరి చెన్నయ్య, కావాలి రమేష్‌తో పాటు పత్రికా ప్రతినిధులు, డప్పు కళాకారులు, గ్రామ మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

- మధిర నియోజకవర్గంలో వివాహ వేడుకకు హాజరైన నెక్కొండ కాంగ్రెస్ నాయకులు



నెక్కొండ అక్టోబర్ 16, భద్రాచలం వాస్తవ్యులు గోగులముడి శ్రీనివాస్ రెడ్డి హైమ దంపతుల కుమార్తె ప్రత్యూష, అశ్రీత్‌ల వివాహ వేడుకకు నర్సంపేట నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకలో నెక్కొండ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, సొసైటీ డైరెక్టర్ కేవీ సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, రామాలయం కమిటీ సభ్యులు గుంటుపల్లి ప్రభాకర్ రావు, నెక్కొండ మేజర్ గ్రామ వార్డు సభ్యులు మేరుగు విజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు నర్సింహారెడ్డి, బత్తుల సుబ్బారెడ్డి, కొల్లి రామచంద్రారెడ్డి, మువ్వా వెంకటేష్ రెడ్డి, వజ్రాల వెంకట్ రెడ్డి, బండి భాస్కర్ రెడ్డి, మిన్నకంటి నవీన్ రావు, కొల్లు హరిప్రసాద్ రావు, మహ్మద్ అన్వర్, మల్లంపాటి సంజీవరెడ్డి, మల్లంపాటి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కుడా చైర్మన్ గుండు సుధారాణి

- వివాహ వేడుకలో పాల్గొన్న ప్రియాంక గాంధీ సంఘటన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బిల్లా శ్రీకాంత్వరంగల్



అక్టోబర్ 16:

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని గాంధీనగర్ ప్రాంతానికి చెందిన బొట్ల సదానందం కుమారుడు కమల్ చందు వివాహ వేడుకలో మాజీ రాజ్యసభ సభ్యురాలు, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్ గుండు సుధారాణి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. శుక్రవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న గుండు సుధారాణి వివాహ వేడుకకు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు అన్యోన్యంగా, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకలో ప్రియాంక గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా వరంగల్ జిల్లా అధ్యక్షుడు బిల్లా శ్రీకాంత్ కూడా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ వద్నాల నరేందర్, ఓ సిటీ కాలనీ అధ్యక్షుడు జోగు చంద్రశేఖర్‌తో పాటు పలువురు నాయకులు, స్థానిక ప్రముఖులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యం

- **పీఎం రాహత్ పథకం ద్వారా ఏడు రోజుల పాటు ఉచిత చికిత్స సౌకర్యం**
- **ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించడమే లక్ష్యం**
- **రవాణా శాఖ అధికారి శ్రీనివాస్**

చెల్పూర్అక్టోబర్ 16:



రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సకాలంలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం రాహత్ పథకాన్ని అమలు చేస్తోందని రవాణా శాఖ అధికారి ఆర్టీఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన రోడ్డు ప్రమాద బాధితులకు గరిష్ఠంగా రూ. 1.5 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. శుక్రవారం చెల్పూర్ చౌరస్తాలో రవాణా శాఖ ఆధ్వర్యంలో పీఎం రాహత్ పథకంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు సకాలంలో వైద్య చికిత్స అందకపోవడం వల్ల ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందన్నారు. ఇటువంటి పరిస్థితులను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం రాహత్ పథకాన్ని ప్రవేశపెట్టిందని వివరించారు. ఈ పథకం కింద అర్హులైన ప్రతి రోడ్డు ప్రమాద బాధితుడికి ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు గరిష్ఠంగా రూ. 1.5 లక్షల పరిమితితో నగదు రహిత వైద్య చికిత్స అందించే అవకాశం ఉందని తెలిపారు. ప్రమాద బాధితులకు అత్యవసర సమయంలో ఆర్థిక భారం లేకుండా వైద్య సేవలు అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందేలా చూడాలని సూచించారు. పథకం ప్రయోజనాలను ప్రజలందరూ తెలుసుకోవాలని కోరారు. పీఎం రాహత్ పథకంపై విస్తృత ప్రచారం కల్పించేందుకు జిల్లా కలెక్టరేట్, బస్టాండ్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, ఇతర జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో అవగాహన పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించడంతో పాటు పథకం ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఆర్ఎం లక్ష్మణ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సత్వర వైద్య సేవలు అందించడంలో సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయం, ప్రజల సహకారం ఎంతో కీలకమన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐ శ్రీనివాస్‌తో పాటు రవాణా శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

వికారాబాద్,అక్టోబర్ 17 (తెలంగాణ డైలీ న్యూస్) :

వికారాబాద్ పట్టణంలో తొంబై ఏడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఒక్కో లబ్ధిదారుడికి రూ. 1,00,116 చొప్పున మొత్తం తొంబై ఏడు చెక్కుల ద్వారా రూ. 97,11,252ల మొత్తాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.?తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కొండంత అండగా నిలుస్తున్నాయి. ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే పేద కుటుంబాలకు ఈ పథకం ద్వారా లభించే సహాయం ఎంతో ఊరటనిస్తుంది. ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ పేద ప్రజల సంక్షేమానికి, వారి సంక్షేమ పథకాల అమలుకు సంపూర్ణంగా కట్టుబడి ఉంది. ప్రతీ అర్హునికి పథకం ఫలాలు అందేలా చర్యలు
తీసుకుంటున్నామన్నారు.



– పేద కుటుంబాల సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తాం..

వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య మాట్లాడుతూ...పట్టణంలో ఉన్న పేద కుటుంబాల సంక్షేమానికి మున్సిపాలిటీ తరఫున ఎల్లప్పుడూ కృషి చేస్తాము. ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అందజేస్తున్న ఈ సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి. పట్టణ అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు.

– పేదల సంక్షేమానికి పెద్దపీట...

మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. వికారాబాద్ నియోజకవర్గంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా ముందుకుసాగుతున్నా యి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా నిరంతరం అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ కాకి రంగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్, వైస్ చైర్మన్ మల్లేశం, కౌన్సిలర్లు కాకి విజయలక్ష్మి, వినోద్ కుమార్, రాకేష్, లక్ష్మీ కాంత్ రెడ్డి, చిల్లపల్లి రమేష్ కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గు - ఉమ్మెంత్యాల రోడ్డుపై నిత్యం నరకం!

- **రోడ్డుపై తరచు రోడ్డు ప్రమాదాలు..**
- **ప్రజల ప్రాణాలకు భద్రత ఏది?**
- **శంకరన్నా.. ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?**
- **మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు అనేగాళ్ల ఆనంద్ ఆగ్రహం**

కొందుర్గు, అక్టోబర్ 17 (తెలంగాణ డైలీ న్యూస్) :

కల్వర్టులు,నిర్మించారు రోడ్డు నిర్మాణం మరిచారు. తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న పట్టింపు కరువు తీవ్ర నిర్లక్ష్య వహిస్తున్న రోడ్డు కాంట్రాక్టర్ నోరు మీద పని పాలకులు సంబంధిత అది, కారులు, ఎమ్మెల్యే మాటంటే లెక్క లేదా అంటూ అధికారులను
ప్రశ్నించిన
కొందుర్గు



మండల
ఎమ్మార్పీఎస్
అధ్యక్షుడు అనేగాళ్ల
ఆనంద్, ఈ సందర్భంగా ఆనందు
మాట్లాడుతూ...
రంగారెడ్డి

జిల్లా ఉమ్మెంత్యాల నుంచి కొందుర్గు వెళ్లే ప్రధాన రహదారి పరిస్థితి రోజురోజుకూ అత్యంత దారుణంగా మారుతోంది. రోడ్డుపై ఎక్కడ చూసినా భారీ గుంతలు ఏర్పడి రాకపోకలు సాగించడం తీవ్ర సవాలుగా మారింది. శనివారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు అనేగాళ్ల ఆనంద్ విలేకరులతో మాట్లాడుతూ రహదారి అధ్వాన స్థితిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ రోడ్డుపై ప్రయాణిం చాల ంటే వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోందని ఆనంద్ ఆందోళన చెందారు. అడుగుకో గుంత పడటంతో ద్విచక్ర వాహనదా రులు తరచూ కిందపడి తీవ్ర గాయాలపాలవుతున్నారని, ఆటోలు, కార్లు నిత్యం మరమ్మతులకు గురవుతున్నా యని పేర్కొన్నారు. ఆసుపత్రు లకు వెళ్లే అత్యవసర రోగుల పరిస్థితి వర్ణనాతీతంగా మారిందని మండిపడ్డారు.



– కొబ్బరికాయలు కొట్టి నెలలు గడుస్తున్నా సరే...

బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి, కొబ్బరికాయలు కొట్టి నెలలు గడుస్తున్నా పనులు మాత్రం 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా ఉన్నాయని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాప్రతినిధులను, "ఎమ్మెల్యే మాటలకు అసలు విలువ లేదా.. సామాన్య ప్రజల ప్రాణాలంటే పాలకవర్గానికి అంత నిర్లక్ష్యమా..పనులు ప్రారంభి స్తామని చెప్పి నెలలు గడుస్తున్నా ఎందుకు ఈ తీవ్ర జాప్యం?"

– హామీలను ఆచరణలో చూపించాలి...

శంకరన్నా.. మీరు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? ఒక్కసారి మా గ్రామాల వైపు కూడా చూడండి!" అని ఆనంద్ ప్రశ్నించారు. ప్రజలకు కేవలం హామీలు ఇవ్వడమే కాకుండా వాటిని ఆచరణలో చూపించాలని హితవు పలికారు. రోడ్డు ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు పోయిన తర్వాత స్పందించడం కాదని, ప్రమాదాలు జరగకముందే ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

– వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలి...

ఉమ్మెంత్యాల కొందుర్గ్ రోడ్డు నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందో అధికారులు ప్రజలకు స్పష్టంగా చెప్పాలని, తక్షణమే రోడ్డు పనులను పునఃప్రారంభించి గుంతలను పూడ్చాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ ప్రాణాలకు భరోసా కల్పించాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



ఇది కాంగ్రెస్ చేతగానితనం వల్ల వచ్చిన కరవు



హైదరాబాద్ : 1,000 టీఎంసీల నీళ్లను వృథాగా దిగువకు వదిలారు: కేటీఆర్ తెలంగాణలో నీటి ఎద్దడికి కాంగ్రెస్ నిర్లక్ష్యమే కారణమని కేటీఆర్ ఆరోపణ 1,000 టీఎంసీల గోదావరి, కృష్ణా జలాలు వృథాగా దిగువకు వెళ్లాయని వ్యాఖ్య కన్నెపల్లి, దేవాదుల పంపులను సక్రమంగా వినియోగించలేదని విమర్శ పాలమూరు–రంగారెడ్డి, కల్వకు ర్తి పంపులు ఆన్ చేయలేదని ఆరోపణ ఎల్‌నినో హెచ్చరికలున్నా ముందస్తు ప్రణాళికలు లేవని మండిపాటు పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను ఏపీ తరలించిందని వ్యాఖ్య తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న నీటి ఎద్దడికి ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో కనిపిస్తున్నది కాలం తెచ్చిన కరవు కాదని, కాంగ్రెస్ సర్కారు తెచ్చిన 'చేతకాని కరవు' అని విమర్శించారు. పంపులు ఆన్ చేయకుండా, రిజర్వాయర్లను నింపకుండా నీటిని వృథాగా దిగువకు వదిలేశారని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 1,000 టీఎంసీల నీరు వృథా చేశారంటూ. ఈ ఏడాది జూన్ 1 నుంచి ఇప్పటివరకు 750 టీఎంసీలకు పైగా గోదావరి నీటిని, 250 టీఎంసీల కృష్ణా జలాలను సముద్రంలోకి, దిగువ ప్రాంతాలకు వదిలేశారని కేటీఆర్ పేర్కొన్నారు. కన్నెపల్లి, దేవాదుల పంపులను సక్రమంగా నిర్వహించి వినియోగించుకుని ఉంటే గోదావరి పరివాహక ప్రాంతంలోని రిజర్వాయర్లు, చెరువులు నిండేవని అన్నారు. కానీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కృష్ణా జలాలను వినియోగించుకునేందుకు వీలున్న పాలమూరు–రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాల పంపులను ఆన్ చేయకుండా నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ప్రాజెక్టుల ద్వారా నీటిని ఎత్తిపోసి నిల్వ చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఎల్‌నినో హెచ్చరికలున్నా ముందస్తు చర్యలు లేవు ఎల్‌నినో ప్రభావం ఉండవచ్చని మార్చి నుంచే వాతావరణ నిపుణులు హెచ్చరించినా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందించలేదని కేటీఆర్ ఆరోపించారు. నీటి లభ్యతపై ముందుగానే అంచనాలు వేసి, సాగు, తాగునీటి అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిందని అన్నారు. మెడికవర్‌లో తన కుటుంబానికి వాటాలున్నాయని నిరూపించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేసిన నేపథ్యంలో క్రిశాంక్ ఈ వీడియోతో స్పందించారు. సీఎంకు సన్నిహితులంటూ ఆయన ముగ్గురి పేర్లను వెల్లడించారు. దుంపా శిరీష రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, అన్నం శరత్ రెడ్డిలకు మెడికవర్ ఆసుపత్రి, మ్యాక్స్‌బిన్ ఫార్మా, మైండ్‌వాల్ట్ సంస్థల్లో ఉన్న షేర్ల వివరాలను సంఖ్యలతో సహా వెల్లడించారు. ఈ సంబంధాలు స్పష్టంగా కనిపిస్తున్నా ముఖ్యమంత్రి ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. మెడికవర్ ఆసుపత్రిని రూ. 13,200 కోట్లకు విక్రయించారని, ఈ లావాదేవీ ద్వారా నల్లధనాన్ని తెల్లధనంగా మార్చారని క్రిశాంక్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై తక్షణమే సీబీఐతో విచారణ జరిపించాలని, లేదంటే ఆ డబ్బును రాష్ట్రంలోని రైతులకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఇదే అంశంపై ఆరోపణలు చేసినందుకు మన్నె క్రిశాంక్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజా వీడియోతో ఈ వివాదం మరోసారి రాజకీయంగా వేడెక్కింది. మరోవైపు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను తరలించుకెళ్లిందని కేటీఆర్ పేర్కొన్నారు. పోతిరెడ్డిపాడు, వెలిగొండ సొరంగం ద్వారా కృష్ణా జలాలను వినియోగించుకుందని, కుప్పం ప్రాంతానికి కూడా నీటిని అందించిందని అన్నారు. తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాను కాపాడుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో నీటి ఎద్దడి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రాజెక్టుల నిర్వహణ, నీటి నిల్వలు, సాగు, తాగునీటి ప్రభుత్వం తక్షణమే దృష్టి పెట్టాలని కేటీఆర్ వ్యాఖ్యల సారాంశం. అయితే, నీటి విడుదలకు సంబంధించిన గణాంకాలు, ప్రభుత్వ నిర్లక్ష్యంపై చేసిన ఆరోపణలు కేటీఆర్ వెల్లడించినవే.

డిండి ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయాలి.. లేదంటే పోరాటం తప్పదు: డీకే అరుణ



మహబూబ్‌నగర్, అక్టోబర్ 16: పాలమూరు రైతుల నోట్లో మట్టికొట్టేలా డిండికి పాలమూరు లిఫ్ట్ నీటిని తరలించాలని చూస్తున్నారని ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. (శుక్రవారం) పాలమూరు–రంగారెడ్డి పెండింగ్ ప్రాజెక్ట్‌లపై భారతీయ జనతా పార్టీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు మేలు చేయని సీఎం కూర్చీ రేవంత్ రెడ్డికి ఎందుకని ప్రశ్నించారు. పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డిజైన్ మార్పు వల్ల మోసం జరుగుతుందని అన్నారు. 10 ఏళ్లు అధికారంలో ఉండి కేసీఆర్.. ఆర్డీఎస్‌కు చేసిందేమీ లేదని విమర్శించారు. పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులపై, పెండింగ్ ప్రాజెక్టులపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. డిండి ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయాలని.. లేదంటే జిల్లాలో పెద్దఎత్తున బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఎంపీ డీకే అరుణ హెచ్చరించారు.

సికింద్రాబాద్‌లో కేజేఆర్ గార్డెన్ కూల్చివేత




సికింద్రాబాద్ : సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో దశాబ్దాలుగా వివాదాస్పదంగా ఉన్న కేజేఆర్ గార్డెన్‌ను కంటోన్మెంట్ బోర్డు అధికారులు శుక్రవారం పూర్తిగా నేలమట్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మించి, ఫంక్షన్ హాల్‌గా నిర్వహిస్తున్న ఈ కట్టడంపై అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. న్యాయస్థాన ఆదేశాల మేరకు ఈ కూల్చివేత ప్రక్రియను చేపట్టారు. శుక్రవారం ఉదయం కంటోన్మెంట్ అధికారులు భారీ పోలీసు బందోబస్తు నడుమ యంత్రాలతో కేజేఆర్ గార్డెన్ వద్దకు చేరుకున్నారు. అనంతరం ఫంక్షన్ హాల్ నిర్మాణాన్ని కూల్చివేయడం ప్రారంభించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు రక్షణ చర్యలు చేపట్టారు. కొద్ది గంటల వ్యవధిలోనే ఆ నిర్మాణాన్ని అధికారులు పూర్తిగా నేలమట్టం చేశారు. సదరు స్థలంలో అక్రమ నిర్మాణంపై 1996 నుంచి న్యాయస్థానంలో వివాదం కొనసాగుతోంది. కేజేఆర్ గార్డెన్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా ఫంక్షన్ హాల్‌ను నిర్మించి, వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తోందని కంటోన్మెంట్ బోర్డు గతంలోనే స్పష్టం చేసింది. దీనిపై సుదీర్ఘకాలం పాటు సాగిన న్యాయపోరాటంలో ఇటీవలే న్యాయస్థానం కంటోన్మెంట్ బోర్డుకు అనుకూలంగా తీర్పు వెలువరించింది. కోర్టు ఆదేశాల మేరకు కంటోన్మెంట్ అధికారులు ఈ కూల్చివేత ప్రక్రియను పూర్తి చేశారు. దీంతో దాదాపు రెండు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న వివాదానికి తెరపడినట్లయింది. అధికారులు ఈ చర్యతో కంటోన్మెంట్ ప్రాంతంలోని ఇతర అక్రమ నిర్మాణదారులకు గట్టి హెచ్చరికలు జారీ చేసినట్లయింది.

తూర్పు'లో ఆరని చిచ్చు పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా ఎమ్మెల్యే కొండా సురేఖ

వరంగల్: వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొండా సురేఖ పార్టీ, అధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉండటం హాట్‌టాపిక్‌గా మారింది. కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణాన్ని గురువారం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డితో పాటు ఉమ్మడి జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలు పరిశీలించారు.

ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆ స్పత్రిలో దసరా నుంచి ఓపీ సేవలు అందుబాటులోకి తీసుకరావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఆస్పత్రి సందర్శనలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనగా, సొంత నియోజకవర్గ కార్యక్రమానికి కొండా సురేఖ దూరంగా ఉండటం కార్యకర్తల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రొటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే సురేఖకు ఆహ్వానం లేకుండా మంత్రుల కార్యక్రమాన్ని నిర్వహించరని, అయితే సురేఖకు ఆహ్వానం ఉన్నప్పటికీ మంత్రులతో కలిసి పాల్గొనడం ఇష్టం లేకనే దూరంగా ఉన్నారా.. లేక సురేఖకు ఆహ్వానం ఇవ్వకుండానే ఆస్పత్రి సందర్శనకు మంత్రులు వచ్చారా అనేది హాట్‌టాపిక్‌గా మారింది. ఎమ్మెల్సీ సన్నాహక సమావేశానికి.. వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకు ని గురువారం మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఉ మ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమానికి కూడా సురేఖ దూరంగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సరోత్తంరెడ్డి సైతం రెండు రోజుల క్రితమే హనుమకొండలోని సురేఖ ఇంటికి వెళ్లి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావును కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ క్రమంలో కీలకమైన ఉమ్మడి జిల్లా సన్నాహక సమావేశానికి సురేఖ దూరంగా ఉండటం ఏమిటనే చర్చ జరుగుతుంది. ఇటీవల సీఈసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆందోళనలు నిర్వహించింది. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆయూబ్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికి దూరంగా ఉన్న సురేఖ, మరుసటి రోజు తన అనుచరులతో కలిసి పోచమ్మమైదాన్ సెంటర్‌లో నిరసన నిర్వహించారు. అటు పార్టీ కార్యక్రమాలు, ఇటు అధికారికంగా మంత్రులు పాల్గొంటున్న కార్యక్రమాలకు సురేఖ దూరంగా ఉండటం కాంగట?ప్రలో విభేదాలు సమసిపోలేదనే టాక్ వినబడుతోంది.



రైతులను త్యాగాలు కోరడమా ప్రభుత్వంపై కవిత విమర్శ



హైదరాబాద్ : ఎల్ నినో ప్రభావంపై రేవంత్ ప్రభుత్వం విఫలమైందని కవిత విమర్శ ముందస్తు హెచ్చరికలు ఉన్నా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని ఆరోపణ వ్యవసాయ కూలీలకు రూ. 12,000, బీమా అందించాలని డిమాండ్ ఎల్ నినో ప్రభావం, రాష్ట్రంలో రాబోయే నీటి కొరతను ఎదుర్కోవడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రభుత్వానికి దూరదృష్టి కొరవడిందని ఆమె ఆరోపించారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎల్ నినో ప్రభావంపై నిపుణులు ఏడాది ప్రారంభంలోనే హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని, సకాలంలో నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమైందని అన్నారు. పొరుగు రాష్ట్రాలు ఇప్పటికే కరవు మండలాలను ప్రకటించి కేంద్రానికి నివేదికలు సమర్పించాయని, కానీ తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు రైతులను త్యాగాలు చేయాలని కోరడం దారుణమని ఆమె విమర్శించారు. రాబోయే 10 నెలలు రాష్ట్రం తీవ్ర నీటి కొరతను ఎదుర్కోనుందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చి దాదాపు 30 నెలలు గడుస్తున్నా ఇంకా పాత ప్రభుత్వంపై నిందలు వేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు ఏటా రూ. 12,000 ఇచ్చే పథకాన్ని తక్షణమే అమలు చేయాలని, కరవు పరిస్థితుల దృష్ట్యా వారికి జీవిత బీమా సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఇదే సమయంలో, యాదాద్రి పవర్ ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కవిత ఆరోపించారు. ఏవైనా ప్రైవేటు కంపెనీలతో ఒప్పందాలు జరిగాయా? అని నిలదీశారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో రాజ్యాంగ విలువల గురించి మాట్లాడుతూ, రాష్ట్రంలో మాత్రం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

హైదరాబాద్‌లో ఆపరేషన్ 'కవచ్'.. పోలీసుల విస్తృత తనిఖీలు

హైదరాబాద్, అక్టోబర్ 16:



భాగ్యనగరంలో ఆపరేషన్ 'కవచ్' ఉత్కంఠ రేపుతోంది. పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఆదేశాల మేరకు నగరంలో భారీ భద్రతా ఆపరేషన్‌ను చేపట్టారు. హైదరాబాద్ వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రజల భద్రతే ధ్యేయంగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని జోన్ల డీసీపీలు, పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ఆపరేషన్ కవచ్ కొనసాగుతోంది. నగరంలోని ప్రతి ప్రధాన కూడలి వద్ద పోలీసు సిబ్బంది భారీగా మోహరించారు. అనుమానాస్పదంగా కనిపిస్తున్న వ్యక్తులను, వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. పత్రాలు లేని, సరికాని నంబర్ ప్లేట్లు ఉన్న వందలాది వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొద్ది రోజులుగా నగరంలో చోటుచేసుకున్న వరుస హత్యలు, నేరాల నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. నేరాల కట్టడి, రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో ఆపరేషన్ కవచ్ చేపట్టారు. ప్రజల భద్రత కోసమే ప్రత్యేకంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

ఓటర్ల తొలగింపుపై ప్రచారం అవాస్తవం: తెలంగాణ సీఈవో



హైదరాబాద్, అక్టోబర్ 16: తెలంగాణలో భారీగా ఓట్లను తొలగించారంటూ జరుగుతున్న ప్రచారంపై సీఈవో సుదర్శన్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఓటర్ల తొలగింపు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రవ్యాప్తంగా 73.39 లక్షల మంది ఓటర్ల ఫారాలు అందలేదని.. 2.64 కోట్ల మంది ఓటర్ల ఫారాలు స్వీకరించామని తెలిపారు. ఫారాలు అందిన ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితాలో చేర్చినట్లు చెప్పారు. ఫారాలు అందని వారి పేర్లు ముసాయిదా జాబితాలో లేవన్నారు. బీఎల్‌వో (డీఓ)లు ఇంటింటికీ వెళ్లి ఫారాలను సేకరించారని సీఈవో తెలిపారు. ఓటర్లకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఫారాల సమర్పణకు అవకాశమిచ్చామన్నారు. ఫారాలు అందని వారి కోసం క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రక్రియ చేపట్టామన్నారు. అక్టోబర్ 15, 16 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. కొత్త ఓటర్లు, యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక అవకాశం కల్పించినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పిస్తామని స్పష్టం చేశారు. 73.39 లక్షల మందికి అవకాశం ఇవ్వకుండా తొలగించారన్న ప్రచారం అవాస్తవమని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

కల్వకుంట్ల కుటుంబాన్ని గతంలో తిట్టి ఇప్పుడు పొగడ్తలా జీవన్ రెడ్డిపై అడ్లూరి లక్ష్మణ్ ఫైర్

హైదరాబాద్ : బీఆర్ఎస్ నేత జీవన్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆగ్రహం పార్టీ మారగానే కల్వకుంట్ల కుటుంబం మంచిదైపోయిందా అని ప్రశ్న ఎండిన ఒక్క పొలమైనా చూపించాలని జీవన్ రెడ్డికి సవాల్ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీ మారినంత మాత్రాన... ఒకప్పుడు ఆయన తీవ్రంగా విమర్శించిన కల్వకుంట్ల కుటుంబం ఇప్పుడు మంచిదైపోయిందా? అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సూటిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. ఈరోజు జగిత్యాల అర్బన్ కాలనీలో 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్-స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు జీవన్ రెడ్డి... కేసీఆర్, కేటీఆర్‌తో పాటు కల్వకుంట్ల కుటుంబంపై తీవ్ర విమర్శలు చేశారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని ఆరోపించిన జీవన్ రెడ్డి... ఇప్పుడు పార్టీ మారగానే వారంతా సత్యవంతులుగా కనిపిస్తున్నారా? అని నిలదీశారు. విద్యుత్ సమస్యలపై సాధారణ ఆరోపణలు చేయడం కాదని, నీళ్లు లేక ఎండిపోయిన ఒక్క పొలాన్నయినా చూపించాలని జీవన్ రెడ్డికి సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ, జీవన్ రెడ్డిని కేబినెట్‌లోకి తీసుకుంటామని స్వయంగా ముఖ్యమంత్రే ప్రతిపాదించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని చెప్పారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని, ఎల్ నినో ప్రభావంతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు విద్యుత్ సరఫరాను రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికులు చనిపోతే కేసీఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. మీ ప్రభుత్వ హయాంలో ఒక్క సింగరేణి గనిని అయినా పరిశీలించారా? అంటూ ఆ పార్టీ అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్‌లను ఆయన సూటిగా ప్రశ్నించారు. సింగరేణికి గడ్డం పెంచుకుని వస్తే లాభం ఏమిటీ అని కేటీఆర్‌ను ఆయన నిలదీశారు. కేసీఆర్‌ను జగిత్యాల మాజీ ఎమ్మెల్యే టి. జీవన్ రెడ్డి తిట్టినట్లు ఎవరూ తిట్టలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో లక్ష కోట్ల రూపాయిల అవినీతి జరిగిందని గతంలో జీవన్ రెడ్డి ఆరోపించ లేదా? అని గుర్తు చేశారు. అంతేకాదు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను జీవన్ రెడ్డి దెయ్యం, భూతం అని అభివర్ణించారని వివరించారు. ఇక హోం మంత్రిని కేసీఆర్ గేటు బయటే ఆపేశారని చెప్పారు.



జనరల్ న్యూస్

బ్యాటర్లకు బాధ్యత ఉండక్కర్లేదా.. హైదరాబాద్ టీ20 ఓటమిపై గవాస్కర్ ఫైర్..



హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన నాలుగో టీ20లో టీమిండియా 24 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. 248 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భారత బ్యాటర్లు బాధ్యతారాహిత్యంగా ఆడటంపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. భారీ లక్ష్యాలను ఛేదించేటప్పుడు బ్యాటింగ్ విభాగం బాధ్యత తీసుకోకపోతే జట్టుకు విజయాలు దక్కవని ఆయన స్పష్టం చేశారు. ఈ మ్యాచ్‌లో విండీస్ విజయం సాధించడంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ 2-2తో సమమైంది. దీంతో అక్టోబర్ 17న బెంగళూరులో జరగనున్న ఐదో టీ20 నిర్ణయాత్మకంగా మారింది.ఛేజింగ్‌లో బ్యాటర్ల వైఫల్యంపై నిప్పులు చెరిగిన గవాస్కర్‌మ్యాచ్ అనంతరం జియోస్టార్‌తో మాట్లాడిన గవాస్కర్.. భారత జట్టు ఛేజింగ్ తీరును తీవ్రంగా తప్పుపట్టారు. “ఈ భారత జట్టు అన్నిటికంటే ముందుగా భారీ లక్ష్యాల ఛేదనలో ఎలా ఆడాలో నేర్చుకోవాలి. బ్యాటర్లు మరింత బాధ్యతాయుతంగా ఆడాల్సిన అవసరం ఉంది. బ్యాటింగ్ యూనిట్ బాధ్యత తీసుకోకపోతే ఈ టీమిండియా విజయాలు సాధించడం కష్టం” అని ఆయన తేల్చిచెప్పారు. హైదరాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో పాటు రెండో ఇన్నింగ్స్‌లో మంచు ప్రభావం కూడా బ్యాటర్లకు కలిసివచ్చిందని.. అలాంటి పరిస్థితుల్లో బ్యాట్‌తో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాల్సింది పోయి చేతులెత్తేశారని మండిపడ్డారు. వరల్డ్ కప్ నెగ్గిన జట్టు చూపించాల్సిన పట్టుదల ఈ మ్యాచ్‌లో పూర్తిగా లోపించిందని విమర్శించారు. అభిషేక్, ఇషాన్, శ్రేయస్‌లపై విమర్శల దాడిఈ మ్యాచ్‌లో ఓపెనర్ సంజూ శాంసన్ కేవలం 23 బంతుల్లోనే 56 పరుగులతో మెరుపు అర్ధశతకం సాధించి భారత్‌కు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. అయితే మిగిలిన బ్యాటర్లు ఆ జోరును కొనసాగించడంలో ఘోరంగా విఫలమయ్యారని గవాస్కర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. “సంజూ అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చినప్పటికీ మిగిలిన బ్యాటర్లు దాన్ని ఏమాత్రం సద్వినియోగం చేసుకోలేదు. అభిషేక్ శర్మ తన స్థాయికి తగని పేలవమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఇషాన్ కిషన్ తెలిసీ కీమో పాల్ విసిరిన ఉచ్చులో పడ్డాడు. ఇక కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సెంచరీ చేసిన తర్వాత నుంచి ఫామ్‌ను కొనసాగించలేకపోతున్నాడు” అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విండీస్ పేసర్ కీమో పాల్ 5 వికెట్లతో భారత మిడిలార్డర్‌ను దెబ్బకొట్టడంతో టీ223 పరుగులకే ఆలౌట్ అయింది.

యువ బౌలర్లకు వెన్నుదన్నుగా లిటిల్ మాస్టర్

పండుగ సీజన్ వేళ బంగారం కొనేవారికి భారీ ఊరట.



బంగారం ధరలపై గుడ్ న్యూస్. పసిడి ధరలు భారీగా తగ్గుముఖం పడుతున్నాయి. గత కొద్ది రోజులుగా వరుసగా పడిపోతూ వస్తోండగా.. శుక్రవారం కూడా పతనాన్ని చవిచూశాయి. ఈ వారం ప్రారంభం నుంచి ధరలు కుప్పకూలుతూనే ఉన్నాయి. పండుగల సీజన్ క్రమంలో ఇది శుభపరిణామంగా చెప్పవచ్చు. దసరా, దీపావళి వరుస పండుగల క్రమంలో బంగారం, వెండి కొనేందుకు చాలామంది ముందడుగు వేస్తున్నారు. ఈ క్రమంలో ధరలు డౌన్ కావడం ఊరటనిచ్చే అంశంగా చెప్పవచ్చు. అక్టోబర్ 16వ తేదీన బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయనేది ఇప్పుడు చూద్దాం.నేటి బంగారం ధరలు ఇవే..

-దేశ బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,47,430 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,35,140గా ట్రేడవుతోంది.

-హైదరాబాద్‌లో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,47,430గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,35,1401 వద్ద ట్రేడవుతోంది.

-విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ రేటు రూ.1,47,430గా ప్రస్తుతం ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,35,140 వద్ద కొనసాగుతోంది.

-దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,47,580 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,35,290గా ట్రేడవుతోంది.

-చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన మేలిమి బంగారం ధర రూ.1,47,430 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,35,140గా ట్రేడవుతోంది.

-బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,47,430గా కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,35,140గా ట్రేడవుతోంది. సిల్వర్ రేట్లు ఇవే..

-చెన్నైలో కేజీ వెండి ధర రూ.2,39,900గా కొనసాగుతోండగా.. నిన్న రూ.2.40 లక్షలగా

-దేశ రాజధాని ఢిల్లీలో కిలో సిల్వర్ ధర రూ.2,29,900గా ఉండగా.. నిన్న రూ.2.30 లక్షల వద్ద కొనసాగుతోంది.

-చెన్నైలో కేజీ వెండి ధర రూ.2,39,900గా ఉండగా.. నిన్న రూ.2.40 లక్షలుగా ట్రేడవుతోంది.బెంగళూరులో కిలో వెండి ధర రూ.2,29,900 వద్ద ప్రస్తుతం కొనసాగుతోంది.

200 ప్లస్ టార్గెట్ వస్తే అభిషేక్ శర్మకు ఏమవుతుంది?..



భారత్, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న టీ20 సిరీస్ అత్యంత రసవత్తరంగా సాగుతోంది. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో ఇరు జట్లు ప్రస్తుతం 2-2తో సమంగా నిలిచాయి. హైదరాబాద్ వేదికగా జరిగిన నాల్గో టీ20 మ్యాచ్‌లో ఆతిథ్య భారత్ ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన యంగ్ సంచలనం అభిషేక్ శర్మ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. సాధాం ణంగా దూకుడుగా ఆడే అభిషేక్ ఈ మ్యాచ్‌లో 24 బంతులు ఎదుర్కొని కేవలం 29 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అతని స్ట్రైక్ రేట్ కేవలం 120.83 మాత్రమే ఉండటం అభిమానులను నిరాశపరిచింది.ఛేజింగ్ లో ఇబ్బంది పడుతున్న ఓపెనర్‌అభిషేక్ శర్మ కేవలం నాల్గో మ్యాచ్‌లో మాత్రమే కాకుండా, అంతర్జాతీయ కెరీర్‌లో భారత్ 200 పరుగులకు పైగా లక్ష్యాన్ని ఛేదించాల్సిన సందర్భాలలో తీవ్రంగా తడబడ్డాడు. రికార్డులను పరిశీలిస్తే, భారీ స్కోర్లను ఛేదించే సమయాల్లో అభిషేక్ ఇప్పటివరకు ఒక్కసారీ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపో యాడు. పెద్ద లక్ష్యాల ఒత్తిడిని తట్టుకోవడంలో ఆయన ఇబ్బంది పడుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.భారత్ 200 పైచిలుకు పరుగులు ఛేజ్ చేసిన మ్యాచ్‌లలో అభిషేక్ శర్మ నమోదు చేసిన స్కోర్లు ఆందో ళనకరంగా ఉన్నాయి. గతంలో ఈ తరహా తాజాగా 24 బంతుల్లో 29 పరుగులు ఈ గణాంకాలను బట్టి చూస్తే, భారీ లక్ష్యాలను ఛేదించే ఒత్తిడి సమయంలో అభిషేక్ శర్మ తన సహజమైన దూకుడును ప్రదర్శించ లేకపోతు న్నాడని స్పష్టమవుతోంది. ఆఖరి మ్యాచ్‌పైనే అందరి చూపుప్రస్తుతం సిరీస్ 2-2తో సమం గా ఉన్నందున, అక్టోబర్ 17న బెంగళూరులో జరగబోయే ఐదో టీ20 మ్యాచ్ ఇరు జట్లకు అత్యంత కీలకంగా మారింది. ఈ నిర్ణయాత్మక మ్యాచ్‌లో భారత్ మళ్లీ భారీ లక్ష్యాన్ని ఛేదించా అధిగమించి ఏ విధంగా రాణిస్తారనేది ఆసక్తికర ంగా మారింది. మరోవైపు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీపై కూడా విమర్శలు వ్యూహమవుతున్న తరుణంలో, యువ ఆటగాళ్లు ఒత్తిడిని జయించి గెలుపు అభిమానులు కోరుకుంటున్నారు.

20 ఏళ్ల పెట్టుబడి ప్రణాళిక.. దేనికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి..?



భవిష్యత్తు కోసం పెట్టుబడులు పెట్టడం అంటే ప్రతి నెల కొంత మొత్తాన్ని సేవింగ్స్‌లోకి మళ్లించడం మాత్రమే కాదు. ఏ లక్ష్యం కోసం ఎంత డబ్బు అవసరం? ఆ డబ్బు ఎప్పుడు అవసరం? అందుకోసం ఇప్పటి నుంచి ఎంత పెట్టుబడి చేయాలి? అనే విషయాలను ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవడం చాలా ముఖ్యం. 20 ఏళ్ల వంటి దీర్ఘకాలిక ప్రణాళికలో ఈ విధానం మరింత ఉపయోగకరంగా ఉంటుంది. రాబోయే 20 ఏళ్లలో ఎదురయ్యే ప్రధాన ఆర్థిక అవసరాలను ముందుగా రాసుకోవాలి.

భారీ లక్ష్యాలకు ప్రాధాన్యత

20 ఏళ్లకు రూపొందించే పెట్టుబడి ప్రణాళికలో.. ముందుగా భారీ లక్ష్యాలకు ప్రధాన్యత ఇవ్వాలి. ఇల్లు కొనడం, పిల్లల ఉన్నత విద్య, పిల్లల వివాహం, రిటైర్మెంట్ వంటి భారీ లక్ష్యాలను ఇందులో చేర్చాలి. ప్రతి లక్ష్యానికి ఒక నిర్దిష్ట మొత్తాన్ని, దాన్ని సాధించాల్సిన తేదీని నిర్ణయించుకోవాలి.

అన్ని లక్ష్యాల కోసం ఒకే పెట్టుబడి బకెట్‌ను ఉపయోగించడం కంటే ఒక్కో లక్ష్యానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం మంచిది. సాధారణంగా ఏడాదిలోపు అవసరమయ్యే లక్ష్యాలను స్వల్పకాలికంగా, 1--8 ఏళ్ల మధ్య లక్ష్యాలను మధ్యకాలికంగా, 8 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ సమయం ఉన్న లక్ష్యాలను దీర్ఘకాలికంగా పరిగణించవచ్చు.

ద్రవ్యోల్బణాన్ని మర్చిపోవద్దు

ఈ రోజు ఒక లక్ష్యానికి అవసరమయ్యే మొత్తం, 10 లేదా 15 ఏళ్ల తర్వాత అదే మొత్తంగా ఉండకపోవచ్చు. విద్య, ఇల్లు, వైద్యం వంటి ఖర్చులు కాలక్రమంలో పెరిగే అవకాశం ఉంటుంది. అందువల్ల భవిష్యత్ లక్ష్యాన్ని లెక్కించేటప్పుడు ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

తక్కువ కాలంలో అవసరమయ్యే డబ్బుకు స్థిరత్వం, లిక్విడిటీకి ప్రాధాన్యత ఇవ్వాలి. మరోవైపు 15--20 ఏళ్ల తర్వాత అవసరమయ్యే డబ్బుకు మార్కెట్ హెచ్చుతగ్గులను తట్టుకునేంత సమయం ఉంటుంది. కాబట్టి పెట్టుబడి ఎంపికలో లక్ష్య కాలవ్యవధి, రిస్క్ తీసుకునే సామర్థ్యం, వ్యక్తిగత పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి. వివిధ ఆస్తి వర్గాల్లో పెట్టుబడులు విభజించడం ద్వారా రిస్క్‌ను కొంత మేర తగ్గించుకోవచ్చు, అయితే నష్టాల అవకాశాన్ని పూర్తిగా తొలగించలేం.

రిటైర్మెంట్‌కు ప్రత్యేక స్థానం

ఇల్లు, పిల్లల చదువు వంటి సమీప లక్ష్యాల మధ్య రిటైర్మెంట్ కోసం పెట్టుబడిని వాయిదా వేయకూడదు. 20 ఏళ్ల ఆర్థిక ప్రణాళికలో రిటైర్మెంట్ లక్ష్యానికి ముందుగానే స్థానం కల్పించాలి. దీర్ఘకాలిక రిటైర్మెంట్ పొదుపు కోసం కూడా ఒక ఎంపికగా పరిగణించవచ్చు.

ప్రతి ఏడాది ప్రణాళికను సమీక్షించాలి

పెట్టుబడి ఎంత రాబడి ఇచ్చిందనే దానికంటే, అది నిర్దేశించిన ఆర్థిక లక్ష్యానికి చేరువ చేస్తుందా లేదా అనేది ముఖ్యం. కనీసం ఏడాదికి ఒకసారి ప్రణాళికను సమీక్షించాలి. ఆదాయం, ఖర్చులు, కుటుంబ పరిస్థితులు లేదా ఉద్యోగంలో మార్పులు వచ్చినప్పుడు కూడా పెట్టుబడి ప్రణాళికను సవరించాలి.

ఆదాయం పెరిగినప్పుడు పెట్టుబడినీ పెంచాలి

20 ఏళ్ల ప్రణాళికను ప్రారంభించిన మొత్తంతోనే కొనసాగించాల్సిన అవసరం లేదు. ఆదాయం పెరిగే కొద్దీ పెట్టుబడిని కూడా

2031 వరకు కొత్త టోర్నీ లేనట్టే.. ఐసీసీకి షాకిచ్చిన బీసీసీఐ..?





క్రికెట్ క్యాలెండర్‌లో ఇప్పటికే ఉన్న అంతర్జాతీయ టోర్నమెం ట్లతో షెడ్యూల్ నిండిపోయింది. ఈ పరిస్థితుల్లో కొత్త పోటీలకు అవకాశం లేదని భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ స్పష్టం చేసినట్టు సమాచారం. దుబాయ్ లో జరిగిన ఐసీసీ క్రికెట్ ఆపరే షన్స్ వర్క్‌షాప్‌లో ఈ అంశంపై నెలల పాటు చర్చలు జరిగినా, కొత్త టోర్నమెంట్ ప్రతిపాదన లేకుండానే సమావేశం ముగి సింది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఆదాయాన్ని పెంచే మార్గాలపై ఐసీసీకి మెకిన్సే అండ్ కంపెనీ వ్యూహాత్మక నివేదిక ఇచ్చినట్టు తెలుస్తోంది. అందులో భాగంగా టీ20 ఫ్రాంచైజీ జట్లతో వరల్డ్ క్లబ్ ఛాంపియన్‌షిప్ నిర్వహించడం, ఖాళీగా ఉన్న షెడ్యూల్ విండోల్లో నాలుగు దేశాల టీ20 టోర్నమెంట్లు ఏర్పాటు చేయడం వంటి ఆలోచనలు పరిశీలనకు వచ్చాయి.ఈ ప్రతిపాదనలకు మూడు ప్రధాన క్రికెట్ బోర్డులు అభ్యంతరం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఆటగాళ్ల బిజీ షెడ్యూల్‌లో కొత్త టోర్నీలకు స్థలం లేదని అవి స్పష్టం చేశాయి. కొత్త పోటీని చేర్చాలంటే వన్డే ప్రపంచకప్, టీ20 ప్రపంచకప్ లేదా చాంపియన్స్ ట్రోఫీ వంటి ప్రస్తుత ప్రధాన టోర్నమెంట్లలో ఏదో ఒకదాన్ని తగ్గించాల్సి ఉంటుందని పేర్కొన్నాయి. అలాంటి మార్పు సాధ్యం కాదన్న అభిప్రాయం వ్యక్తమైంది.ఇక ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్‌లో వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (ఔజ)కు సంబంధించి మార్పు వచ్చే అవకాశం ఉంది. వచ్చే ఏడాది నుంచి డబ్ల్యూటీసీని 9 జట్లతో ఉన్న ప్రస్తుత ఫార్మాట్ నుంచి 12 జట్లకు పెంచే ఆలోచన ఉన్నట్టు సమాచారం. ఆఫ్ఘనిస్థాన్, ఐర్లాండ్, జింబాబ్వేలను కూడా టెస్ట్ చాంపియన్‌షిప్ సైకిల్‌లో చేర్చే అవకాశం ఉంది. దీనిపై ఐసీసీ ఇంకా అధికారిక ప్రణాళికను సభ్య బోర్డులకు పంపలేదు.2031 వరకు భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ తమ ద్వైపాక్షిక షెడ్యూళ్లను ఖరారు చేసుకున్నట్టు నివేదిక పేర్కొంది. 2027 ఇంగ్లిష్ సమ్మర్‌లో తదుపరి డబ్ల్యూటీసీ యాషెస్‌తో ప్రారంభం కానుంది. 2028 ఆరంభంలో

గ్రే మార్కెట్‌లో జియో తుఫాన్.. ఒక్కో షేరుపై రూ.212 ప్రీమియం..



భారత స్టాక్ మార్కెట్ చరిత్రలోనే అతిపెద్ద పబ్లిక్ ఇష్యూగా రికార్డు సృష్టించేందుకు సిద్ధమైన జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓపై గ్రే మార్కెట్‌లో అంచనాలు భారీగా పెరిగిపోతున్నాయి. అక్టోబర్ 21న ప్రారంభం కానున్న ఈ మెగా ఐపీఓకు సంబంధించి అనధికార గ్రే మార్కెట్ ప్రీమియం అక్టోబర్ 15 నాటికి రూ.212 వద్ద స్థిరపడింది. ప్రైస్ బ్యాండ్ గరిష్ట ధర రూ.1,119తో పోలిస్తే, ప్రస్తుత ప్రీమియం ప్రకారం జియో షేరు స్టాక్ ఎక్స్చేంజీలలో దాదాపు రూ.1,331 వద్ద లిస్ట్ అయ్యే అవకాశం ఉందని అంచనా. అంటే లిస్టింగ్ రోజే మదుపరులకు సుమారు 18.95 శాతం లాభం వచ్చే సంకేతాలు కనిపిస్తున్నాయి.

జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓ ప్రైస్ బ్యాండ్‌ను ఒక్కో షేరుకు రూ.1,065 నుంచి రూ.1,119గా నిర్ణయించారు. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కనీస బిడ్ పరిమాణాన్ని 12 షేర్లుగా ఖరారు చేశారు. గరిష్ట ధర రూ.1,119 ప్రకారం చూస్తే.. ఒక లాట్ దరఖాస్తు చేసుకోవడానికి రిటైల్ మదుపరులకు రూ.13,428 పెట్టుబడి అవసరమవుతుంది. ప్రస్తుత గ్రే మార్కెట్ ధర వద్ద షేరు లిస్ట్ అయితే.. ఒక్క లాట్‌పై దాదాపు రూ.2,544 మేర లిస్టింగ్ గెయిన్ దక్కే అవకాశం ఉంటుంది. అయితే గ్రే మార్కెట్ అనేది అనధికారికమైనది కావడంతో మార్కెట్ ఒడిదుడుకులను బట్టి ఈ ప్రీమియం మారవచ్చని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.రూ.30,213 కోట్ల ఫ్రెష్ ఇష్యూ.

అప్పుల విముక్తికే ప్రాధాన్యం

ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా కంపెనీ 27 కోట్ల తాజా షేర్లను విక్రయించి మొత్తం రూ.30,213 కోట్లను సమీకరించనుంది. ఇందులో ప్రమోటర్ల వాటా విక్రయం ఏదీ లేకపోవడం వల్ల నిధులన్నీ నేరుగా కంపెనీకే చెందుతాయి. ఈ మొత్తంలో సింహభాగం అంటే రూ.27,500 కోట్లను జియో ప్లాట్‌ఫామ్స్ ప్రధాన అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ రుణాల ముందస్తు లేదా పూర్తి చెల్లింపులకే కేటాయించారు. దీని ద్వారా కంపెనీ పూర్తిగా రుణ రహిత సంస్థగా అవతరించి ఆర్థికంగా



సంక్రాంతి బరిలో వెంకీ మామ, కళ్యాణ్ రామ్..
ఫస్ట్ సింగిల్‌పై క్రేజీ అప్‌డేట్!

టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ప్రమోషన్స్ చేయడంలో ఎప్పుడూ ఒక అడుగు ముందే ఉంటారు. తన సినిమాల ప్రకటనల దగ్గర నుంచి సరికొత్త ఐడియాలతో ప్రేక్షకుల్లో విపరీతమైన క్యూరియాసిటీని పెంచుతుంటారు. తాజాగా విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ కలయికలో ఆయన తెరకెక్కిస్తున్న భారీ క్రేజీ మల్టీస్టారర్ చిత్రం జనవరి 12న విడుదలటాలీవుడ్‌లో సంక్రాంతి సినిమాల సందడి మొదలైంది. వచ్చే ఏడాది పండుగను టార్గెట్ చేస్తూ పలువురు స్టార్ హీరోలు తమ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న మల్టీస్టారర్ సినిమాపై ఆసక్తి పెరుగుతోంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.ఈ సినిమా నుంచి వచ్చే అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా మ్యూజిక్‌పై అందరి దృష్టి పడింది. తాజా ప్రచారం ప్రకారం, ఈ చిత్రంలోని తొలి పాటను అక్టోబర్ చివర్లో విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్ కుమార్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటంతో ఫస్ట్ సింగిల్‌పై అంచనాలు పెరుగుతున్నాయి. అయితే పాట విడుదల తేదీపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. దర్శకుడు అనిల్ రావిపూడి సినిమాల్లో వినోదంతో పాటు పాటలకు కూడా ప్రత్యేక స్థానం ఉంటుంది. ఆయన గత చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'లోని పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా సినిమా విడుదలకు ముందే పాటలు ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషించాయి. ఇప్పుడు వెంకటేష్, కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్‌కు కూడా అదే తరహాలో మ్యూజిక్ బజ్ క్రియేట్ అవుతుందా అన్నది ఆసక్తికరంగా మారింది.వెంకటేష్‌కు ఫ్యామిలీ ఆడియెన్స్‌లో ఉన్న క్రేజ్, కళ్యాణ్ రామ్‌కు ఉన్న మాస్ ఇమేజ్‌ను కలిపి అనిల్ రావిపూడి ఎలాంటి కథను సిద్ధం చేశారన్న ఆసక్తి నెలకొంది. మరోవైపు కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా నటిస్తుండటంతో సినిమాపై మరిన్ని అంచనాలు ఏర్పడ్డాయి. సరదా సన్నివేశాలు, కుటుంబ భావోద్వేగాలు, వినోదాఅన్నది ఆసక్తికరంగా మారింది.వెంకటేష్‌కు ఫ్యామిలీ ఆడియెన్స్‌లో ఉన్న క్రేజ్, కళ్యాణ్ రామ్‌కు ఉన్న మాస్ ఇమేజ్‌ను కలిపి అనిల్ రావిపూడి ఎలాంటి కథను సిద్ధం చేశారన్న ఆసక్తి నెలకొంది. మరోవైపు కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిఅన్నది ఆసక్తికరంగా మారింది.వెంకటేష్‌కు ఫ్యామిలీ ఆడియెన్స్‌లో ఉన్న క్రేజ్, కళ్యాణ్ రామ్‌కు ఉన్న మాస్ ఇమేజ్‌ను కలిపి అనిల్ రావిపూడి ఎలాంటి కథను సిద్ధం చేశారన్న ఆసక్తి నెలకొంది. మరోవైపు కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా నటిస్తుండటంతో సినిమాన్లుగా నటిస్తుండటంతో సినిమాఈ మల్టీస్టారర్ నుంచి వచ్చే ఫస్ట్ సింగిల్ ఎలాంటి మ్యూజికల్ ట్రీట్ ఇవ్వనుంది.? జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం సినిమాకు ఎంతవరకు ప్లస్

తెలుగులో దూసుకుపోతున్న
కన్నడ భామ..



కన్నడలో మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రీనిధి శెట్టి.. తాజాగా టాలీవుడ్‌లోనూ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన 'హిట్: ది థర్డ్ కేస్' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువైంది. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది.ఈ సినిమాతో శ్రీనిధికి తెలుగులోనూ మరిన్ని అవకాశాలు వస్తాయనే అంచనాలు పెరిగాయి.అయితే ఈ సినిమా వసూళ్లు రూ.300 కోట్లకు పైగా చేరాయనే ప్రచారానికి సంబంధించి అధికారిక బాక్సాఫీస్ లెక్కలను నిర్ధారించుకోవాల్సి ఉంది. సినిమా విజయంతో శ్రీనిధి శెట్టి తదుపరి ప్రాజెక్టులపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది.ఈ సినిమాతో శ్రీనిధికి తెలుగులోనూ మరిన్ని అవకాశాలు వస్తాయనే అంచనాలు పెరిగాయి.అయితే ఈ సినిమా వసూళ్లు రూ.300 కోట్లకు పైగా చేరాయనే ప్రచారానికి సంబంధించి అధికారిక బాక్సాఫీస్ లెక్కలను నిర్ధారించుకోవాల్సి ఉంది. సినిమా విజయంతో శ్రీనిధి శెట్టి తదుపరి ప్రాజెక్టులపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది.శ్రీనిధి శెట్టి జొన్నలగడ్డ హీరోగా నటించిన 'తెలుసు కదా' సినిమాతోనూ ప్రేక్షకులను పలకరించింది. నీరజ కోన దర్శకత్వం వహించిన ఈ చిత్రం పర్లేదనిపించుకుంది. ఈ చిత్రం తర్వాత శ్రీనిధి చేతి నిండా సినిమాలతో దూసుకుపోతుంది. తెలుగులో వరుస అవకాశాలు అందుకుంటూ తన మార్కెట్‌ను విస్తరించుకోవాలని ఈ బ్యూటీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.శ్రీనిధి శెట్టి జొన్నలగడ్డ హీరోగా నటించిన 'తెలుసు కదా' సినిమాతోనూ ప్రేక్షకులను పలకరించింది. నీరజ కోన దర్శకత్వం వహించిన ఈ చిత్రం పర్లేదనిపించుకుంది. ఈ చిత్రం తర్వాత శ్రీనిధి చేతి నిండా సినిమాలతో దూసుకుపోతుంది. తెలుగులో వరుస అవకాశాలు అందుకుంటూ తన మార్కెట్‌ను విస్తరించుకోవాలని ఈ బ్యూటీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ ఆదర్శకుటుంబం సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాకు త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తుండగా.. వెంకటేష్ హీరోగా నటిస్తున్నాడు. 'కేజీఎఫ్' సిరీస్‌తో పాన్ ఇండియా గుర్తింపు తెచ్చుకున్న శ్రీనిధి శెట్టి.. ఇప్పుడు తెలుగు సినిమాలపై దృష్టి పెట్టడం ఆసక్తికరంగా మారింది.ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ ఆదర్శకుటుంబం సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాకు త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తుండగా.. వెంకటేష్ హీరోగా నటిస్తున్నాడు. 'కేజీఎఫ్' సిరీస్‌తో పాన్ ఇండియా గుర్తింపు తెచ్చుకున్న శ్రీనిధి శెట్టి.. ఇప్పుడు తెలుగు సినిమాలపై దృష్టి పెట్టడం ఆసక్తికరంగా మారింది.అందం, అభినయంతో ఇప్పటికే అభిమానులను సంపాదించుకున్న ఈ భామకు టాలీవుడ్‌లో మంచి అవకాశాలు లభిస్తే మరింత బిజీ అయ్యే అవకాశం ఉంది. మరి రాబోయే సినిమాలతో శ్రీనిధి శెట్టి తెలుగు ప్రేక్షకుల్లో ఎలాంటి గుర్తింపు తెచ్చుకుంటుందో చూడాలి.అందం, అవకాశం ఉంది. మరి రాబోయే సినిమాలతో శ్రీనిధి శెట్టి తెలుగు ప్రేక్షకుల్లో ఎలాంటి గుర్తింపు తెచ్చుకుంటుందో చూడాలి.

ఈ వారం ఎలిమినేట్ అయ్యేది ఎవరో చెప్పేసిన త్రిగుణ్.. వీడియో వైరల్



బుల్లితెర ఆడియెన్స్ ఫెవరేట్ టీవీ రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగు సీజన్ 10 రసవత్తరంగా, ఆసక్తికరంగా సాగుతోంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ వరల్డ్ బిగ్గెస్ట్ రియాలిటీ షో ఇప్పటికే సక్సెస్ ఫుల్ గా ఐదు వారాలు పూర్తి చేసుకుంది. ఇక ఇప్పుడు ఆరో వారం కూడా ఎండింగ్ కు వచ్చేసింది. ఇక పోతే మొదటివారం చైత్ర ,చరణ్ ఎలిమినేట్ అయ్యారు.. కానీ చరణ్ కి మరో అవకాశం లభించింది. రెండవ వారం కృష్ణుడు ఎలిమినేట్ అయ్యారు. మూడవ వారం ఎలిమినేషన్ లేకపోయినా వైల్డ్ కార్డు ద్వారా అదే వారం హౌస్ లోకి అడుగుపెట్టిన మిథిలేష్ రెడ్డి బిగ్ బాస్ ఇచ్చిన క్యాష్ ప్రైజ్ తీసుకొని బయటకు వెళ్లిపోయాడు. ఇక నాలుగవ వారం సృష్టి ఎలిమినేట్ కాగా, ఐదవ వారం చరణ్, అపూర్వ ఇద్దరూ ఎలిమినేట్ అయ్యారు. ఇక ఆరో వారం ఎలిమినేషన్స్ కు సంబంధించి మొత్తం ఆరుగురు కంటెస్టెంట్స్ నామినేషన్స్ లో నిలిచారు. టెంపర్ వంశీ, రాంప్రసాద్, అమన్, శాలిని, వర్షిని, రోహిత్ ఇలా మొత్తం 6 మంది నామినేషన్స్ లిస్టులో ఉన్నారు. ప్రస్తుతం ఆన్ లైన్ ఓటింగ్ ట్రెండ్స్ ను పరిశీలిస్తే.. వర్షిని , శాలిని డేంజర్ జోన్ లో ఉన్నారు. వంశీ కూడా తక్కువ ఓట్లు పడినప్పటికీ తాజాగా జరిగిన ఎపిసోడ్ తో అతను సేవ్ అయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. దీంతో వర్షిణీ, శాలినీలలో ఎవరో ఒకరు ఈవారం ఎలిమినేట్ అవ్వనున్నారు. అయితే ఇప్పుడిదే ఎలిమినేషన్ విషయంపై త్రిగుణ్ చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. ఇందుకు సంబంధించి ఒక వీడియో ఇప్పుడు నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది.తాజా ఎపిసోడ్ లో భాగంగా.. వర్షిణి త్రిగుణ్ పద్దకు వచ్చి.. 'అందరూ నేను ఈ వారం ఎలిమినేట్ అవుతాను అంటున్నారు. ఆల్రెడీ ఈ వారం వంశీకి సింపతి ఎపిసోడ్ పడింది. కాబట్టి నేను ఎలిమినేట్ అవుతాను' అంటూ బాధపడుతూ చెప్పింది. దీంతో త్రిగుణ్.. 'ఈ వారం వంశీకి సింపతి ఎపిసోడ్ పడింది నిజమే కానీ ఈవారం నువ్వు ఎలిమినేట్ అవ్వవు. నిన్ను సేవ్ చేసి శాలినినీ బయటకు పంపించేస్తారు. ముఖ్యంగా శాలిని హౌస్ లో ఎక్కువగా అరుస్తోంది. దీనికి తోడు ఇప్పుడు రోహిత్ కి నీతూ వచ్చింది. శాలినీని పంపించేస్తే.. గేమ్ బెటర్ అవుతుంది. గొడవలు అగుతాయి' అని చెబుతాడు. అయినా ఈ వారం నేనే

రజనీకాంత్ 'జైలర్ 2' రిలీజ్.. నటి పూర్ణకు భారీ కటౌట్..



సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా నటించిన 'జైలర్ 2' సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాలతో రిలీజైన ఈ సినిమా మొదటి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకుంది. దీంతో థియేటర్ల వద్ద రజనీ అభిమానుల హంగామా కనిపిస్తోంది. నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన డార్క్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్ లో రజనీతో పాటు పలువురు స్టార్ యాక్టర్స్ కూడా ఉన్నారు. రమ్యకృష్ణ, శివరాజ్ కుమార్, విద్యాబాలన్, ఎస్‌జే సూర్య, సూరజ్ వెంజరమూడు, మిథున్ చక్రవర్తి, యోగిబాబు, మీర్నా మీనన్, మోహన్ లాల్, విజయ్ సేతుపతి, హృతిక్ రోషన్.. ఇలా ఎందరో స్టార్స్ జైలర్ 2లో నటించారు. అయితే ఇదే జైలర్ 2 సినిమాలో టాలీవుడ్ నటి పూర్ణ కూడా భాగమైంది. ఈ సినిమాలోని 'అలా బోలేలో' అనే పాటలో రజనీకాంత్ తో కలిసి స్టెప్పులేసింది పూర్ణ. . మాస్, క్లాసికల్ డ్యాన్స్ మిక్స్ చేసి పూర్ణ వేసిన స్టెప్పులు నెట్టింట తెగ వైరల్ అయ్యాయి. ముఖ్యంగా సంప్రదాయ కేరళ చీరకట్టులో పూర్ణ చేసిన డ్యాన్స్ హైలెట్ గా నిలిచింది. ఈ నేపథ్యంలోనే జైలర్ 2 సినిమా రిలీజ్ వేళ పూర్ణకు కటౌట్ ఏర్పాటు చేశారు ఆమె అభిమానులు. త్రివేండ్రం (తిరువనంతపురం)లోని ఓ థియేటర్ సమీపంలో షమ్నా కాసిమ్ ఫ్యాన్స్ అండ్ వెల్‌ఫేర్ అసోసియేషన్ వారు ఈ కటౌట్ ను ఏర్పాటు చేశారు. 'జైలర్ 2' రిలీజ్ వేళ అన్ని చోట్ల రజనీకాంత్ కటౌట్లు పెట్టారు. అయితే నటి పూర్ణకు కూడా నిలువెత్తు కటౌట్ పెట్టడం ఆసక్తికరంగా మారింది. మొత్తానికి



టాలీవుడ్‌లో తన అందంతో పాటు నటనతోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తాజాగా ఈ ముద్దుగుమ్మపై తనకున్న అభిమానాన్ని ప్రముఖ పాటల రచయిత కాసర్ల శ్యామ్ ఆసక్తికరంగా వెల్లడించారు. అనుపమను మొదటిసారి చూసినప్పుడే క్రష్ ఏర్పడిందని చెబుతూ.. ఆమెను ఆరాధిస్తానంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. అనుపమ పరమేశ్వరన్, నరేష్ వీకే, తరుణ్ భాస్కర్, అఖిల్ ఉద్దెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'క్రేజీ కల్యాణం'. బద్రప్ప గాజుల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ప్రమోషన్లను చిత్ర బృందం వేగవంతం చేసింది. ఇటీవలే ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించగా.. తాజాగా 'క్రేజీ కల్యాణం బరాత్' పేరుతో మరో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.ఈ వేడుకకు హాజరైన ప్రముఖ లిరిసిస్ట్ కాసర్ల శ్యామ్.. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ గురించి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనుపమ అంటే తనకు క్రష్ అని, ఆమెను మొదటిసారి చూసినప్పుడే మనసు పారేసుకున్నానని సరదాగా తన మనసులోని మాటను బయటపెట్టారు. అనుపమపై తనకున్న అభిమానాన్ని వ్యక్తం చేస్తూ కాసర్ల శ్యామ్ మరో ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. ఆమెను తాను 'అఆ' అని పిలుస్తానని చెప్పారు. ఇందులో 'అ' అంటే అనుపమ అని, 'ఆ' అంటే ఆరాధన అని వివరించారు. దీంతో ఈ కార్యక్రమంలో ఆయన

అనుపమ పరమేశ్వరన్‌పై క్రష్..

చేసిన వ్యాఖ్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సినీ వేడుకల్లో సెలబ్రిటీలు చేసే సరదా వ్యాఖ్యలు అప్పుడప్పుడు నెట్టింట వైరల్ అవుతుంటాయి. ఇప్పుడు కాసర్ల శ్యామ్ చేసిన వ్యాఖ్యలు కూడా అలానే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అనుపమపై తనకున్న క్రష్‌ను ఆయన వ్యక్తం చేసిన తీరు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. మరోవైపు, 'క్రేజీ కల్యాణం' విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్లు కూడా అందరి అనుపమను తాను అంతలా ఆరాధిస్తానని చెబుతూ.. ఆమెకు తాను అభిమానిగా మారిపోయానని వెల్లడించారు.అంతేకాదు.. అనుపమకు నటనతో పాటు పాటలు పాడటంలోనూ మంచి ప్రతిభ ఉందని ప్రశంసించారు. ఆమె గాత్రాన్ని కూడా కాసర్ల శ్యామ్ కొనియాడారు. దీంతో ఈ కార్యక్రమంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సినీ వేడుకల్లో సెలబ్రిటీవ్యక్తం చేసిన తీరు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. మరోవైపు, 'క్రేజీ కల్యాణం' విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్లు టీలు చేసే సరదా వ్యాఖ్యలు అప్పుడప్పుడు నెట్టింట వైరల్ అవుతుంటాయి. ఇప్పుడు కాసర్ల శ్యామ్ చేసిన వ్యాఖ్యలు కూడా అలానే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అనుపమపై తనకున్న క్రష్‌ను ఆయన వ్యక్తం చేసిన తీరు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. మరోవైపు, 'క్రేజీ కల్యాణం' విడుదలకు సిద్ధమవుతున్న ఎకూడా అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. మరి అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన 'క్రేజీ కల్యాణం' ప్రేక్షకులను ఏ మేరకు అలరిస్తుందో చూడాలి.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.